కథానిక

'కుర్రాడు'

[రుడ్యార్డు కిప్లింగుకు కృతజ్ఞతతో]

రచన శ్రీ 'సుధ'

తేకలేక కలిగిన ఉన్న ఒక్క కుర్రాడూ లేకుండాపోయిన దుఃఖంతో కుంగిపోయి, స్మశాన వాకిట దిక్కుమాలిన వానిగా విడిచి రాలేని, కరగి కన్నీటి, కాల్వగా ప్రవహించే ప్రేమతో దిగులుగా, దీనంగా చైతన్య హీనంగా, వచ్చే వెంకన్న ముఖం నన్ను కదల లేని కాయంగా చేసింది నాకు హృదయం ఆగిపోయిన ట్టయింది

"బా బూ!" వెంకన్నలోని ఎన్నికలల మహాసముద్రమో ఒక్కమారు దుఃఖముగా విరిగి పడ్డది!

"బాబూ! " గట్టు తెంచుకుని పోయే మహానదిలా కారే కన్నీటితో బద్దలైన హృదయంతో, నోట మాటరాక, కాళ్లమీద పడి పోయాడు అర్థమయింది కుర్రాడు

పాపం, కుర్రాడు! ఈవారం రోజుల నుంచీ కుర్రాడిని చూడలేకపోయిన నా కళ్లు తమ విచారం వెలిబుచ్చుతూ, ఇక చూడలేని నిరాశతో జ్వాలిగా కన్నీటితో

గతవారం రోజులనుంచీ నాలో అవ్యక్తంగా ఏదో వెలితి. మొదటిసారిగా, నేను గులాబి తోట దాటి వెళ్లి నాకూడ "దండాలు బాబూ!" వినిపించలేదు—కుర్రాడు కనపించలేదు దిన చర్యలో ఏదో పెద్దలోపం ఏర్పడినట్టయి పోయింది! పాపం, అంతకు ముందు రోజు తన ఆనంద సౌధానికిజరిగిన అన్యాయానికి బాధ పడుంటాడు నిన్న డాక్టరు చెప్పిన దానినిబట్టి, 'కుర్రాడు చాలా అపాయస్థితిలో ఉన్నాడు. జబ్బు ముదిరిపోయింది. ముందుగా జాగ్రతపడి సరియైన మందులు వాడంటే ఇంతవరకూ వచ్చేది కాదు ఇప్పుడు బతకడం తండ్రి అదృష్టం మీద ఆధారపడింది!' అప్పటినుంచి నా మనసు స్మృతిలో లేదు కుర్రాడు!

కుర్రాడికి నాకూ ఉన్న అనుబంధకాల ప్రమాణంలో కొన్ని నెలలే అయినా, ఆత్మీయంగా కొన్ని సంవత్సరాలు—

అసలు వెంకన్నకు ఆరేళ్ల ఈకుర్రాడున్నాడని నాకు తెలియనే తెలియదు ఇంతకాలం నుంచీ నా బంగళా ఆవరణలోనే వుంటున్నా, చూడనేలేదు, కొన్ని నెలల క్రితం వరకూ ఆనాటినుంచీ కుర్రాడికీ నాకూ అనుబంధం వెంకన్న ఎప్పటినుంచో సేవకుడుగా ఉంటు న్నాడు పాపం భార్య పోయాక కుర్రాణ్ణి తన ప్రేమమీదే పెంచుకుంటూ వచ్చాడు. నా ఒంటరి జీవితంలో నాకు అన్ని సౌకర్యాలూ చేకూరుస్తూ, ఎంతో విశ్వాసంతో నా దగ్గిరే వుంటున్నాడు కుర్రాణ్ణి పెంచడంవచ్చిన తరువాత కూడ, ఎప్పుడూ నాకు ఏవిధమైన లోపం రానీయలేదు. బంగళా అంతా తనఅధీనంలోనే వుంచి పోయేవాణ్ణి నా భార్య పోయిన ఆరుమాసాల నుంచీ జీవితంలో నైరాశ్యం, అసంతృప్తి, కలగ జేసుకుని జీవితం దుఃఖమయం చేసుకోకుండా ఏదోలా గడిపి, కాలం వెళ్లబుచ్చడంకోసం పని కల్పించుకోవడం కోసం అవసరమై ఆఫీసు మేనేజిమెంటు స్వయంగానే చూసుకోడం— సాయంత్రం షికారు—రాత్రులు తరచు ఏ సినిమాలకో మొత్తంమీద ఇంటిలో చాలా తక్కువ కాలం గడుపుతున్నాను

సుమారు ఆరుమాసాల క్రితం

నేను ఆఫీసునుంచి తిరిగివచ్చి కాఫీ తీసుకుంటున్నా.

"ఇది యతిమాన్లకి పనికిరాందేమో, బాబూ!" ఉన్నదని తెలియకుండా వదిలేసిన ఏ సామానులో నుంచో తీసిన, రూపుచెడిన ఒక బొమ్మ చూపుతూ అడిగాడు, వెంకన్న. ఆ అడగడంలో తన కిష్టం లేక ఎవరో చేసిన బలవంతంవల్ల కాదనలేక విసుగెత్తినరీతి వ్యక్తమవుతూంది. "మీ యజమాని ఇనప్పెట్టిలో దాచుకునేది కాదులే, అది లయితే, నాకు పనికిరానిదివంట వెంకన్న కెందుకో—" నవ్వుతూనే అన్నాను "క్షమించాలి—నేను అడుక్కోనాక్కాదు " నేను నవ్వుతున్నా చెప్పుకుపోతున్నాడు

"కుర్రాడు దీనికోసం పేణాలు తీసేస్తున్నాడు, బాబూ!" అన్నాడు వెంకన్న

"సరే—వాడికివ్వు" అన్నాను నేను వెంకన్నకు ఇంత కుర్రాడున్నాడని తెలుసుకోడం ఇదే తొలిసారి అయితే, వాడికి ఇదిక్కడున్నట్టు ఎలా తెలిసిందనేది నాలో సమస్య

ఆ మరునాడు ..

ఆఫీసునుంచి వస్తూనే గదిలోకి వెడుతున్నా, మెల్లిగా—ఏదో ఆలోచించుకుంటూ. గదిలో నీడలా! ఎవరు ? ! నా రాక గమనించనేలేదు—గోడ నున్న చిత్రాలు చూస్తూ తన్మయత్వంలో వీడే కుర్రాడు—వెధవ, నే లేకుండా ఈ గదిలోకి ఎందుకు వచ్చాడు ? ఏం పాడుచేస్తున్నాడో రోజూ ? కుర్చీలాగి కూర్చున్నా. నిర్ఘాంతపోయి, నోరావులించి కళ్లు తేలేశాడు హడలిపోతున్నాడు. "ఏమిట్రా తీవ్రంగా పరిశీలిస్తున్నావ్ ?"

"బాబూ !" ఏడుపు మొదలుపెడుతున్నాడు

"పో—" అంటూ, "వెంకన్నా"—పిలిచేను వస్తూనే వెంకన్న పోబోతున్న కుర్రాణ్ణి చూశాడు ఏదో కొంప మునిగిందనుకున్నాడల్లే వుంది—"కొంప తీశావు దొంగగాడిద—ఇక్కడి కెందుకొచ్చావు, వెధవ ?" అని కొప్పడుతూ భయంతో "రక్షించాలి బాబు—నా కుర్రాడు వాడు—ఈ ఆరేళ్లనుంచీ పెంచుకొస్తున్నాను—దొంగగాడిది " నన్నేదో క్షమార్పణ వేడబోతున్నాడు

"ఏం జేసేనని ? నేను గాడిదనా ?" మహా పౌరుషంగా అన్నాడు కుర్రాడు, ముద్దేసింది నాకు

'పోనీ' అన్నట్టు సైగచేశాను, వెంకన్నతో కుర్రాడు కాళ్లీడ్చుకుంటూ పోయాడు వెంకన్న పనులలో పడ్డాడు ఇదే కుర్రాడిని తొలిసారి చూడడం ఆ మర్నాటినుంచీ ప్రతిరోజూ కనపించేవాడు కుర్రాడు నేను సాయంత్రాలు గులాబితోటలోంచి నడిచి అలా షికారుపోయే వేళకు సరిగ్గా ఆ ఆగ్నేయమూల పొదలలోంచి లేచేవాడు 'దండాలు బాబూ' అంటూ చిరునవ్వుతో స్వీకరిస్తూ "ఆడుకోరా" అంటూ పోయేవాణ్ణి

ఒకరోజున అలా వెళ్లాను కుర్రాడు! వెంకన్న నాదగ్గిరనుంచి తీసుకువెళ్లిన బొమ్మ వాడు చేస్తున్నాడల్లే వుంది! చుట్టూ పువ్వులవి అలంకరించి, వాటిచుట్టూ ఇసుకతో గట్టూ, ఆ చుట్టూ రంగురంగుల గాజుముక్కల ప్రహరీ ఎంతో ఎంతో కళా నైపుణ్యంతో. కుర్రాడు. సౌధం ఇంకా నిర్మాణదశలో వుంది

తోటమాలిని పిలిచి, "ఏమిట్రా ఇదంతా—గులాబులకు నీరు వస్తుందా, ఆ పక్కనుంచి ?" అన్నాను

"కుర్రాడు ఏదో ఆడుకుంటాడుబాబు! మన గులాబీలకు ఏమీ అడ్డునేదు—చిత్తగించండి, ఏం తమాషాగా ఏత్తిన్నాడో కుర్రాడు!" అన్నాడు మాలి.

అవును—నిజమే కుర్రాడు. బొమ్మ చూసి అచ్చంగా బొమ్మ తయారు చేసేస్తున్నాడు! చుట్టూ ఆ వనం, సౌధం, ప్రహరీ! ఏం కుర్రాడు!.. గదిలో గోడనున్న చిత్రాలు పరిశీలిస్తూ తన్మయుడై పోయాడు—పాపం ఏమిటో అనుకున్నా.. కుర్రాడు! కళాదేవి మూర్తీభవించిన ఏ మహాశిల్పి కాబోతున్నాడో! కుర్రాడు కళారవి! ఇలా కాదు—వాడికి సరియైన ప్రోత్సాహమిచ్చి ముందుగా, వాడు నిర్మించే సౌధానికి తోడ్పడి పూర్తిచేయిద్దాం— అనుకున్నా అలా కొన్నాళ్లు—ప్రతిరోజూ అదే సమయమైన నేను గులాబీతోటలోంచి పోవడం పొదల్లోంచి లేచి కుర్రాడు 'దండాలు బాబూ!' ముత్యాలు ఒలికేటట్టు అనేవాడు!

పదిరోజులక్రితం

గులాబితోట దాటేస్తున్నా మనసులో ఏదో పెద్ద కొరత ఏర్పడినట్టయి నిలిచి పోయాను. చూశాను—అవును! 'దండాలు బాబు' ముత్యాలు రాలలేదు! కుర్రాడేడి! పోయి చూశాను! బొమ్మలు రెండూ పడి పోయి ఉన్నాయి—కొత్తదాని చేయి విరిగింది-చుట్టూ అంతా కలియదొక్కేసి పువ్వులు, ఇసుక, అంతా చిందరవందరగా!

నాకు చాలా బాధకలిగింది కుర్రాడు పాపం ఎంత బాధపడ్డాడో!

తోటమాలిని అడిగి తెలుసుకున్నా అంతకు ముందే ఏదో కుక్కవస్తే నా కుక్క వెళ్లి కలియబడ్డదట రెండూ కొట్లాడి అదంతా అలా చేశాయి! కుర్రాడు మాసుకుని ఏడ్చుకుంటూ పోయాడు

మర్నాడు ప్రొద్దుటే లేచి వెంకన్న మకాం కేసి వెళ్లాను కుర్రాడు ఏడ్చుకుంటున్నాడు, పాపం ఆ దృశ్యం చూడలేకపోయా— అపుడు వాడు నాలోకి చూసిన చూపు. !

"భయంలేదులే, పోనీరా— ఈసారి పెద్దది, మంచిది తయారు చేద్దువు గానిలే" ఊరడించి వచ్చేశాను. దుర్మార్గులెవరో, నాకు కోపంవచ్చి అదంతా అలా తొక్కించేశానని చెప్పేరట. పాపం... కుర్రాడు! నోమాటలు విషంగా తీసుకున్నాడు కాబోలు.. .

మర్నాడు వెంకన్న, కుర్రాడికి కొంచెం జ్వరంగా వుందని చెప్పేడు—నా డాక్టరు దగ్గిరే మందు తెచ్చేనని చెప్పాడు ...

సాయంత్రం అక్కడకొచ్చేసరికి 'దండాలు బాబూ' లేదు ఈవారంరోజులనుంచీ కుర్రాడు లేవగానే, ఏమి కావాలంటే అదిస్తూ వాడిలోని కళాకౌశలం, శిల్పచాతుర్యం ప్రోత్సహించి. ఏదో చేసేయాలని ఏవేవో అనుకుంటున్నా. కుర్రాడు!

ఆ బొమ్మలు, విరిగిన చేతితో సహా తీసి గదిలో బల్లమీదుంచా కుర్రాడు!—

ఈ వారంరోజులనుంచీ నాలో అవ్యక్తంగా ఏదో వెలితి ..

నిన్న డాక్టరు కుర్రాడి స్థితి చెప్పిన దగ్గర నుంచి నామనసుస్మృతిలో లేదు

ఈవేళ ఆఫీసునుంచి రాగానే గదిలోకి వెడుతున్నా బల్లమీది బొమ్మలలో కుర్రాడు కనపడ్డాడు.

చటుక్కున వెనక్కి తిరిగి నడుస్తున్నా—నాకు హృదయం ఆగిపోయినట్టయింది—దిగులుగా, దీనంగా, చైతన్యహీనంగా వెంకన్న ముఖం నన్ను కదలలేని కాయంగా చేసింది... కుర్రాడు!

— —

కథానిక

ఇంతే కాబోలు...??

శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణ

"ఏమండీ! ఇంట్లో బియ్యం నిండుకున్నాయండీ!" అప్పుడే స్నానంజేసి వచ్చి బడికి వెడదామని పంచె కట్టుకుని చొక్కా తొడుక్కుంటున్న శాస్త్రితో అంది భార్య విశాలాక్షి

"సరే పట్టుకువస్తాను" వంచిన తల ఎత్తకుండానే సమాధానం చెపుతూ పెట్టెమీద పడి ఉన్న పుస్తకాలు తీసుకున్నాడు శాస్త్రి

"పిల్లలకు చద్దిఅన్నము కూడా లేదు. ఎల్లా తెస్తారో ఏమిటో ?" దిగులుగా అంటూ భర్త మొహంలోకి చూసిన విశాలాక్షి కేసి శూన్యంగా చూసేడు శాస్త్రి

"జీతాలు యింకా రావు గాబోలు ?" చెమ్మగిలిన కళ్ళతో అతనికేసి చూస్తూ అడిగింది

"అప్పుడే ఎక్కడి జీతాలు—క్రిందటి వారమేగా పుచ్చుకుంటప్పు యింతే కాబోలు మన జీవితాలు." నిట్టూరుస్తూ పుస్తకాలు చేత్తో తీసుకొని మెట్లు దిగి వీధిలోకి వెళ్ళిపోయేడు గుడ్ల నీరు పమిటికొంగుతో తుడుచుకుంటూ అక్కడే చతికిలబడింది విశాలాక్షి

పేరు విశ్వనాథశాస్త్రి అయినప్పటికీ, అందరకూ అతనిని శాస్త్రి అని పిలవటమే అలవాటు అతనిది ఆ ఊరే. స్కూలుఫైనలు తప్పిపోవటంచే హయ్యరుగ్రేడు ట్రయినింగు అయి మెల్లిగా ప్రాపకంవల్ల స్వగ్రామంలోఉన్న బోర్డుస్కూల్లో మాష్టరీ సంపాదించాడు. పది సంవత్సరాల సర్వీసు అతనికి గడచిపోయింది ప్రవేశించినది ఇరవైరూపాయిల జీతంల్లో. శాస్త్రి ఉద్యోగంలో ప్రవేశించినపుడు దేశకాలపరిస్థితులు మాగున్నాయి తల్లీ, తనూ, భార్యా ముగ్గురూ జాగ్రత్తగానే కాలక్షేపం జేసేవారు. శాస్త్రిది అనుకూలదాంపత్యం. విశాలాక్షికి చెప్పలేని ఓరిమి ఉంది. సంసారంలో ఎన్నో ఇబ్బందులు పడినా, ఎప్పుడూ తన బాధను కించిత్తైనా శాస్త్రికి తెలియనిచ్చేది కాదు శాస్త్రికి ఉన్న ఆస్తి ఒక్క తాటాకుల యిల్లుమాత్రమే కాలం నుండి పోతోంది పరిస్థితులలో విపరీతమైన మార్పు వచ్చింది కాని శాస్త్రి ఆర్థికవిషయాలు మాత్రం గొర్రెతోకలాగుననే ఉన్నాయి. పది సంవత్సరాల సర్వీసులోనూ, అతని జీతం అయిదు రూపాయిలు పెరిగింది. గొర్రెతోక బెత్తెడే. యింక అతని ఎంపాదన పెరుగదు. అతనికే కాదు. ఇతని సాటి ఆ బోర్డులోని ఆ ఉపాధ్యాయులకూ అంతే. శాస్త్రి అప్పుడప్పుడు తన ఉద్యోగం సంపాదనా చూచుకొని ఎంతో బాధపడేవాడు. తనతో చదువుకొని తనతో పాటు స్కూలుఫైనలు తప్పిపోయిన తన మిత్రులు కొందరు యితర డిపార్టుమెంటులలో వెళ్లి, ఎంతో ఉచ్ఛస్థితి ననుభవిస్తూ, దోసిళ్లాది సంపాదించుకుంటున్నారు వారితో సమాన యోగ్యతలు కలిగినా అధోగతిలోనున్న తన బ్రతుకును తలుచుకున్నప్పుడల్లా, అతని హృదయం కుమిలిపోయేది. ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఎంతో గౌరవముందనుకునేవాడు చిన్నతనంలో బంట్రోతుకంటెకూడ అధమాధమ స్థితిలో నున్నతన ప్రాథమికోపాధ్యాయస్థితిని తలచుకుని మనోవ్యథతో కుమిలిపోయేవాడు

ఆర్థిక విషయాలు అధోగతిలో నున్నాయని సంసారం పెరగటం మానుతుందా ? శాస్త్రిపెద్ద కూతురుకు యిప్పుడు ఎనిమిదేళ్లు. రెండో పిల్లకు ఆరేళ్లు వెడతాయి మూడోపిల్లకు నాలుగోఏడు వచ్చింది. నాలుగో పిల్ల తప్పటడుగులు వేస్తోంది. అదిగాక నెలనుంచి విశాలాక్షికి అన్నహితవు

(16 వ పేజీ చూడుడు)

ఇటే ఈ క్రింద చరణములు:

(2) చల్లలమ్మే గొల్లెతల - చక్కని జంకెనలకు
గొల్లపల్లెలోన దొర - కొన్న వేదము,
తల్లిబిడ్డ లంక యం - దతి నొక్కవారిగా
ఓల్లన గ్రోవి నేర్పిన - పెనువేదము ॥

(3) పంకజభవాగుల - బడి బడి జదివించే
లంకెలు తెలిగిన మే - లపు వేదము,
వెంకటనగముమీద - వలయా నిందిర గూడి
కొంకక చదివిన చొక్కుల వేదము ॥

లఘుటీక

వేద మూరకే వల్లించువారినిగూర్చి చదువవలసిన వేద మది గా దిది యని ఉపదేశించున ట్లున్నదీ పాట. కృష్ణమూర్తిని వేదముగా సభ్య వసించుటస్పష్టము

మోవుల చిగుగుల చిమ్ముల వేదము=పెదవుల చిగురుకాంతులను చిమ్మునది, మంచముపై=మరణశయ్యపై తక్కినప్పు డే వేదం చదివినా విడిచినా అవసానకాలంలోమాత్రం ఈ వేదం మఱురాదు.

కొన వేదము=వేదాల కన్నిటికీ పరాయణము, తుంచితుంచిన మాటలు=తొదలుమాటలాడునట్టి, ఒక్కవారిగా='ఒక్కవావిగా' అని పాఠ ముండునేమో!

పంకజ. లంకెలుచెలంగిన=బ్రహ్మాదులకు ప్రతిసమయంలోనూ జ్ఞానము ప్రసాదించే నిర్బంధములు గల.

ఇందిర. చొక్కుల=లక్ష్మితోడ నిస్సంకోచంగా చొక్కు లనభవించిన; వేదము=జ్ఞానస్వరూపుడు. 'సర్వవేదమయో హరిః' అన్నారు పెద్దలు

శత్రువులూ-శత్రుత్వమూ

(8 వ పేజీ తరువాయి)

జన్మల్లోనే మోక్షం లభించే 'వైరభక్తి' మార్గాన్ని కోరుకొన్నది ఇందుకే

'సంశయాత్మా వినశ్యతి' అని భగవానుడు గీతలో ప్రవచించినా సంశయించటం మానవ జాతికి లక్షణమై పోయింది శత్రువు గర్హణ యోగ్యుడు కాడని అప్పుడప్పుడూ నిశ్చయించుకున్నా, అతణ్ణి నిత్యమూ అంటి పట్టుకున్న 'మాయాపరణం'నుంచీ బయటపడలేక పోవటం జరుగుతున్నది. 'ఈర్ష్యాపరుడైన శత్రువు అర్థరహితుడైన మిత్రుడికంటే అత్యధికుడు' అన్న పిల్లను మహాకవివాక్యార్థం జనసామాన్యానికి సర్వసాధారణంగా గోచరించదు శత్రుత్వానికి ఈర్ష్య మూల బీజం ఇది వృద్ధిపొందుతున్నకొద్దీ ఉభయపక్షాలలోనూ కల్పనాశక్తి అధికమౌతుంది ఒకరిని మించాలని మరొకరు పాటు పడటానికే ఈమూలప్రకృతి కారణభూత మౌతున్నది. ఏయుగంలోనైనా అత్యుత్తమ సాహిత్య సృష్టి జరిగిందన్నా కళాకౌశలము నిరూపితమైనదన్నా, శాస్త్రార్థవివేచన విజృంభించిందన్నా అభివ్యక్తంగాని ఈ ఈర్ష్య మూలాధారభూతమై ఉన్నదన్నమాటే. అర్థరహితుడైన మిత్రుడు మనకు ఏవిధంగానూ ఉపయోగకారి కాడు; పైగా అతని అర్థరహితత మనమీద కూడా ప్రభావం నెరపటానికి ప్రారంభిస్తే ఆశయ వినాశమే జరగవచ్చు. అందువల్ల 'అర్థరహితుడైన మిత్రుడికంటే ఈర్ష్యాపరుడైన శత్రువు అత్యధికుడన్న విషయం' స్థాపితమౌతున్నది.

మిత్రులు ఎప్పుడూ నీమంచినే ఆలోచిస్తారు; శత్రువులో నిత్యమూ నీ లోపాలనే వెతికి లోకానికి చూపుతుంటారు భంగ్యంతరంగా నీ లోపాలను గ్రహించి సవరించుకునే సదవకాశాన్ని కల్పించేది నీ శత్రువులే గురువులు ఎప్పుడూ లోపాలనే వేలెట్టి చూపించి నిన్ను బాగుచేస్తారని పెద్దలంటారు. ఈషణ్మాత్రమైనా ధనవ్యయం లేకుండా నీ లోపాలు చెప్పి నీ బాగుకు కారణభూతులైన నీ శత్రువులను గౌరవించవలసి ఉంటుందంటే అసత్యంగానీ, అసంబద్ధతగానీ ఉండదనుకుంటాను. కాబట్టి నీలో 'ఏకలవ్యత్వం' ఉంటే శత్రువును 'ద్రోణ గురువు'గా పూజించటం నేర్చుకో. అతని గుణాలను గ్రహించి అనుకరించి మించటానికి యత్నించు; దోషాలను అనుకరిస్తే అధఃపతన మన్న మాట మటుకు మరిచిపోవద్దు.

సాటి శత్రువును జయిద్దా మనకోటం 'ఆరోగ్యకరమైన' పని కాదు. జిజ్ఞాసు లెవ్వరూ నీ చిత్తవృత్తిని హర్షించరు ఒకవేళ మనం తాత్కాలికమైన విజయం పొందవచ్చు అయినా అది అంత ప్రయోజనకారి కాకపోటమే కాకుండా భవిష్యత్తులో బహుళభారాన్ని నెత్తిమీది కెత్తుతుంది. ఏ కారణంచేతనైనా ఇప్పటికి లొంగిన శత్రువు నిత్యమూ మనస్సులో రాజిరాజి నీ 'నిద్రాసమయం'లో విజృంభిస్తాడు.

'బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా ?' అన్నాడు ఓ శతక కర్త. నీవు శక్తిసంపన్నుడవైతే ఎందరితో శత్రుత్వమైనా ఏమీ భయపడవలసిన అగత్యంలేదు నీ కీర్తిని వ్యాపింప జేయటానికీ, నిన్ను విశాలవిశ్వానికి పరిచయం చేయటానికీ సాటి శత్రువు అత్యవసరం అతడు ఎత్తిన నీ కీర్తి ధ్వజం నీకీర్తిలత 'ఏడు వారాసుల కవ పటి కొంచుపైకలయు బ్రాకించే' దోహదకారుడు.

శత్రుత్వ మిత్రత్వాల్లో తాత్కాలిక మిత్రత్వమూ, తాత్కాలిక శత్రుత్వమూ ఉంటూ ఉన్నవి ఇటువంటి సందర్భాలలో సహజంగా శత్రువెవ్వడో, మిత్రు డెవ్వడో నిశ్చయించటం కష్టం 'నీచేత అపకారంపొందిన శత్రువుకంటే నీకు అపకారం చేసిన శత్రువు బలవత్తరమైనవాడు.'-ఒక తత్వవేత్త. ఈ ఇద్దరిలోనూ మొదటి జాతి శత్రువుకు శత్రుత్వము స్వతస్సిద్ధంగా లేదు అతని హృదయ క్షేత్రంలో ఆ బీజాన్ని నాటే కృషీవలుడవి నీవే రెండవజాతి శత్రువులో ఆ బీజం దానిఅంతట అదిపడి మొక్క మొలిచింది. అందుకోసమని అతని విషయంలో జాగ్రత్త!

ఒకానొక ఆంగ్లకవి అన్నట్లు 'శత్రువులు మన బాహ్యాత్మలు' హేమార్దంతెలవల్ల మనలోపాలను గుర్తించలేకనో, గుర్తించికూడా బహిర్గతం చెయ్యలేకనో మిత్రులు బాధపడుతుంటారు. శత్రువులు బట్టబయలు చేస్తుంటారు. 'నీ గుణాలను పైకి వెచ్చుకొనేది నీమిత్రులూ, అంతఃకరణలో వెచ్చుకొనేది నీ శత్రువులూ' అన్న గురుదేవుడు రవీంద్రుని వాక్యంలో అనంతసత్యం ఇమిడి ఉంది.

ఆధిక్యతి కోరకొనే వ్యక్తి అరిషడ్వర్గాన్ని అవగతం చేసుకోటమే కాదు; శత్రువుకు ఎంత వెల ఉన్నదో గుర్తించి అతని ఎత్తు బంగారం కుప్ప పోసి ఐనా ఒకణ్ణి కొనుక్కుంటాడు.

శత్రుత్వం మానవ మానసిక రత్నాకరంలో దొరికే ఒకానొక అమూల్యరత్నం. దాని అనంతకాంతి కోణాలను అవగతం చేసుకున్న వాడికి ఆశ్చర్యంగానీ, ఆవేదన గానీ సంభవించదు. అది అమూల్యవస్తువని గ్రహించి అతని మానసికభాండాగారంలో జాగ్రత్తపెట్టుకొని వివేచనతో పరిశీలించి పరమానందాన్నీ, పరమ ప్రయోజనాన్నీ పొందే సాధకు డౌతాడు.

ఇంతే కాబోలు ?

(11 వ పేజీ తరువాయి)

ఉండటం లేదు "మావాడికి యీసారైనా మగపిల్లవాడు కలిగితే బాగుండును భద్రాద్రిరాముని దయవల్ల" అంటోంది శాస్త్రి తల్లి అప్పుడే. తిండిపుష్టిలేని శాస్త్రికూతుళ్లు స్వతహా తల్లిదండ్రుల వలె అందంగా ఉన్నా చాలా బహీనంగానే ఉన్నారు పాతిక సంవత్సరాలు నిండని విశాలాక్షి మొహంలో ముసలితనం తొంగి చూస్తోం దప్పుడే ముప్పై ఏళ్ల శాస్త్రి రిటైరు అయ్యేవాడి మోస్తరుగా ఉన్నాడు ఈ మధ్య కరవుభత్యమని చెప్ప పదహారు రూపాయిలు హెచ్చించారు ఏ మెచ్చినా గుండమరా అందటం లేదా సంసారానికి

పదిగంట లవుతోంది బడిలో కుర్చీలో కూర్చున్న శాస్త్రికి ఏమీ తోలుపోవడం లేదు. షావుకారుకు ముప్పై రూపాయిలు బాకీ ఉన్నాడు. నిన్నటరోజున నానా మాటలు అన్నాడు నడివీధిని బెట్టి తిరిగి అప్పు యివ్వడు. భార్యకు పిల్లలకు చీరలు చొక్కాలు లేవని బోర్డులోనుంచి అరవైరూపాయలు 'లోను' తీసుకున్నాడు. అందువలన నెలకు అయిదు రూపాయలు జీతంలో పట్టేస్తున్నారు. ప్రావిడెంటు ఫండు మూడు రూపాయిలు, మొత్తం ఎనిమిది రూపాయలు పోను శాస్త్రికి నెలకు ముప్ఫైమూడు రూపాయలు చేతికి ముడతాయి రోజుకు రెండు మూడు శేర్ల బియ్యం ఉడికే సంసారమాయె. రోజులు చూస్తే మండిపోతున్నాయి రూపాయికి రెండు శేర్ల బియ్యం యిస్తున్నారు చేతిలో దమ్మిడీ లేదు యింకా మూడు వారాలు గడిస్తే కాని జీతాలు రావు. వచ్చిన జీతం పిల్లల మందులకూ, చిల్లర బాకీలకూ, వారం రోజుల బియ్యానికి మాత్రమే సరిపోయింది. అతని కేమీ పాలుపోవటం లేదు. ఏంచేస్తాడు కడుపులో కాఫీచుక్కైనా లేదు నీరసం, మనోవ్యధ, యింక పిల్లల కేమి చదువు చెప్పగలడు?

కుర్రాళ్లు గొల్లున అరుస్తున్నారు హెడ్ మాష్టరు రెండుసార్లు హెచ్చరించాడు శాస్త్రిని. డ్రాయరుమీద రూళ్లకర్రతో రెండు నార్లు కొట్టేడు తత్కాలికంగామాత్రం సద్దణగి మళ్లా హెచ్చింది గోల. ఉద్యోగస్తులకందరకూ జీతాలు హెచ్చాయి. కాని ఆ బోర్డు ఉపాధ్యాయుల గోడు వినేవాడే లేడు ప్రజామంత్రులు భావి పౌరులను తయారుచేసే ఉపాధ్యాయుల జీతాలు హెచ్చించామని ప్రకటించి చాలకాలమైంది కాని శాస్త్రికి ముట్టేది నెలకు ఒక వారమునకు సరిపడె జీతం.

మళ్లా రూళ్లకర్రతో టేబిలుమీద కొట్టి నీరసంతో పూడుకుపోతున్న గొంతుకతో అరిచేడు- "తియ్యండి పుస్తకాలు, ఏభై మూడో పేజీలో మొదటనుంచి పదిపంక్తులు చూచివ్రాయండి అల్లరి ఒక్కసారి సద్దణగింది కుర్రాళ్లు గబగబా పుస్తకాలు తెరచి పలకలు తీసుకొని వ్రాయటం మొదలెట్టేరు శాస్త్రి ఆవేళ చెప్పిన చదువదే చెప్పగలడు చక్కగాకూడా చెపుతాడు కాని ఏమి చేయగలడు? అతని కడుపులో ఆకలి, కడుపుకు చాలని జీతంతో మోయలేని సంసారభారం, అతనిని నిర్వీర్యం చేశాయి. పరీక్షాధికారుల్వల్ల "చురుకైన తెలివిగల టీచరు" అన్న రిమార్కు సర్టిఫికేటులో పెద్దదిగా వ్రాయించుకొన్న శక్తిగలిగిన శాస్త్రి చెప్ప తగ్గ చదువేనా యిది యీ చదువుతోనే నా భావిపౌరలను తయారుచేయగలిగేది? లజ్జాభారంతో క్రుంగిపోయింది అతని హృదయం అర్ధాకలితోనున్న అతని శరీరపటుత్వం అంతకంటె ఎక్కువగా చెప్పటానికి తగిన ఓపిక యివ్వుటలేదు పెద్ద పెద్ద పేరతో, మన్ననలతో కొనియాడబడే ప్రాథమికోపాధ్యాయుడు పొందే సుఖ మదే కాబోలు ఏవేవో ఆలోచనలతో సగుగెడుతూండే అతని మనస్సు గింగురెత్తించే గంట విని ఉలిక్కిపడింది

అందరితోబాటు తనూ బైటకు వచ్చాడు ఎదురుగా పెద్దకూతురు వచ్చింది "నాన్నా! చెల్లెళ్లంతా ఏడుస్తున్నారు—అంది. అన్నానికి. అమ్మ బియ్యం తెమ్మంది"

"అల్లాగే నమ్మా తెస్తాను నువ్వు పద యింటికి." అతని బుర్రలో వెయ్యిరైళ్లు పరుగెడుతున్నాయి

"మేష్టారండీ! పుస్తకాలు తెచ్చిపెట్టమని మా అమ్మ డబ్బు యిచ్చిందండి" తలొంచుకుని వస్తున్న శాస్త్రితో అన్నాడు—ఎదురుగా స్కూలు కుర్రాడు రెండురూపాయలు చేత్తో పుచ్చుకుని శాస్త్రికి రూపాయిలు చూచేటప్పటికి ప్రాణం లేచివచ్చింది

"యిల్లాతే అల్లాగే తెప్పిస్తానులే వెళ్లు". కుర్రాడి చేతిలోని రూపాయిలు తీసుకొన్నాడు. బియ్యం కొట్టువైపు నడిచేడు అతని ఆత్మతప్పంటోంది. తరువాత పుస్తకాలు తెప్పిస్తానంటోంది అతని మనస్సు యీవిధంగా ఎంతకాలమని బ్రతికగలవంటోంది అతని జీవితం

శాస్త్రి గుమ్మం ఎక్కేటప్పటికి ఆకలికి ఆగలేక ఏడుస్తూన్న పిల్లల్ని ఊరడిస్తూ భర్తరాకకోసం చూస్తోంది విశాలాక్షి. సావిట్లో ఒక మూల పండుకొని ఉంది ముసలితల్లి.

బియ్యంతో ఉన్న ఖండువామూటను చేత్తో తీసుకొని పిల్లల్ని భర్తదగ్గిర వదిలి లోపలకు వెళ్లింది విశాలాక్షి

"అబ్బాయి బియ్యం తెచ్చాడా పిల్లా?" కోడలిని అడుగుతూ, వంటచేయటానికి లోపలకు వెళ్లింది—శాస్త్రితల్లి.

3

మరునాడు తెల్లవారింది యథాప్రకారంగానే సూర్యు డుదయించాడు. శాస్త్రి స్నానంజేసి బట్టలు వేసుకుంటున్నాడు బడికి వెడదామని.

బియ్యపు డబ్బా వంచుతూ అంది

"ఈ పూటకే వస్తాయి. రాత్రికి బియ్యం లేవు' మగనిముఖంలోకి బాధతో చూస్తూ విశాలాక్షి అన్నది

"సరే. పట్టుకుస్తాను నంచినతల ఎత్తకుండానే పెట్టె మీదనున్న పుస్తకాలు తీసుకుంటూ అన్నాడు.

"ఇంతే కాబోలు యీ జీవితాలు." భావి పౌరులను తయారుచేసే పల్లెటూరి బడిపంతులు శాస్త్రి మెట్లు దిగుతూ అన్న యీపై మాటలు స్పష్టంగా విశాలాక్షి చెవులలో దూరి గాలిలో కలిసిపోయాయి నిశ్శబ్దంగా.

ఆంధ్రగ్రంథమాల
పుస్తకముల పట్టిక

హాలికోద్ధారము-	0-4-0
మానవస్వత్వములు	0-4-0
హిందీ తెలుగు బాలశిక్ష	0 6-0
,, మొదటవాచకం	0-6-0
శ్రీ మహాఋషినిఘంటిత యోగ శాస్త్రము	5-0-0
గీతాబోధ-	0-4-0
ప్రార్థనగీతావళి	0-4-0

ఆంధ్రగ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు